ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 03 జనవరి 2025 , పేజీలు 06


నూతనంగా బాధ్యతలు చేపట్టిన

## నిర్మల్ ఏఎస్పిని కలిసిన మండల నాయకులు

**సోన్, జనవరి 2 సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ ఏఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డిని గురువారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన నిర్మల్ ఏఎస్పీ ఉపేందర్ రెడ్డి గతంలో నిర్మల్ డిఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన మునుముందు మరెన్నో ఉద్యోగ ప్రమోషన్లు పొందాలని ఆకాంక్షించారు. ఏఎస్పీ ని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు అంబేకర్ ప్రసాద్, ఓస రాజేశ్వర్ లు ఉన్నారు.

పెరిగిన సివిల్ సప్లై హమాలి రేట్ల

## జీవోను వెంటనే విడుదల చేయాలి

**బెల్లంపల్లి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్:**

పెరిగిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ అన్నారు.గురువారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం



రేచినిలోని సివిల్ సప్లైయిస్ గోడోన్ సివిల్ సప్లై హమాలి కార్మికులు చేస్తున్న రెండవ రోజు నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు ఇచ్చి ఆయన మాట్లాడుతూ గతం 2024 లో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలి రేట్లు పెంచుటకు అంగీకరించి జీవోను విడుదల చేసి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్లు సవరణ చేస్తూ ప్రభుత్వ మరియు పౌరసరపర శాఖ చిత్తశుద్ధితో హమాలీ రేట్లు పెంచటం జరుగుతుంది. ఒక ఒప్పందం ప్రకారం 01-01-2024 నుండి కొత్త రేట్లు పరిష్కరించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాలుకు 26 నుండి రూపాయలు 35/లకు పెంచాలి, 350 కిలోల బెల్స్ బండల్కు ఒకటికి ఎగుమతి దిగుమతికి రూపాయలు 200లకు పెంచాలి, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ కు రూ800 నుండి రూ.1200 లకు పెంచాలి, ఇ యస్ సౌకర్యం కల్పించాలి, హమాలి కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి, బోనస్ రూ. 6500 నుండి రూ. 10వేలకు పెంచి చెల్లించాలి, రిటైర్ అయిన హమాలి కార్మికులకు ప్రావిడెంట్ ఫాండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలి, హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి,యూనిఫాం కుట్టుకూలీ రూ1300 నుండి 2000కు పెంచాలి, గోడౌన్లలో కార్మికుల అవసరాలని బట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అంకేష్, పెద్ద బోయిన లక్ష్మణ్, తాని శ్రీనివాస్, పెద్ద బోయిన చందు, పెద్ద బోయిన మహేందర్, మాచర్ల వెంకటేష్, జంగిడి భూమయ్య, సిద్ధంకి ఇన్ గణేష్,లింగం సుమలత,కొండు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం

## భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిది 2 జనవరి సూర్య మేజర్ న్యూస్**

మెనూ ప్రకారం విద్యార్థులకు నిర్ణీత భోజనం అందించాలని జిల్లా





కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వాంకిడి మండలంలోని బంబార ఆశ్రమ పాఠశాలను సందర్శించి, వంట గదిని పరిశీలించి, రికార్డులు తనకి చేసి విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వసతి గృహ పరిసర ప్రాంతాలతో పాటు, వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా చేయడంతో పాటు సర్వే పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**బోథ్, జనవరి 2,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో వివొఎ సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోథ్ మండల వివో ఎ అధ్యక్షుడు ఎన్ స్వామి మాట్లాడుతూ సెర్ప్ తమను ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ను విఓఎ లకువర్తింపచేయాలని కోరారు. దీనితో పాటు గౌరవ వేతనం పెంచాలని సెర్ప్ నుండి గుర్తింపు కార్డు ఇవ్వాలని విఓఎ వేతనం వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న విఓఎ యూనియన్ జేఏసీ ఏర్పడటం జరిగిందని, అందుమూలంగా ఆదిలాబాద్ జిల్లా బోత్ మండల్ వివోఏ యూనియన్ సమావేశం ఏర్పాటు చేసి జేఎసిగా ఏర్పడడం జరిగిందని,బోత్ మండల్ వివోఏ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అధ్యక్షులుగా ఎన్ స్వామి,కార్యదర్శిగా ఎం శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్గా స్వప్న,కోశాధికారిగా రంజిత్ కుమార్,సహయ కార్యదర్శిగా మధుసూదన్ అదేవిధంగా బోథ్ మండలంతో పాటు సోనాల మండల కమిటీ ఏర్పడటం జరిగిందని తెలిపారు. సోనాల మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలానికి అధ్యక్షులుగా పవర్ శ్యామ్ రావు,కార్యదర్శిగా భత్తుల రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్గా మాణిక్ రావు,సహా కార్యదర్శిగా సంగ్రామ్ కోశాధికారిగా నాగరాణిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.



## సింగరేణి సంస్థ ప్రగతికి ప్రతి ఒక్క ఉద్యోగి దోహద పడాలి

- ఏరియా జిఎం జి దేవేందర్

**మందమర్రి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో ఇంకా ఎక్కువ కృషిచేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించి సింగరేణి సంస్థ ప్రగతికి ప్రతి ఒక్క ఉద్యోగి దోహద పడాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ఆకాంక్షించారు. గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి దేవేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి జిఎం కార్యాలయ ఉన్నతాధికారులకు సిబ్బందికి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిఎం కార్యాలయ ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ ను అందచేసారు.





ఈ కార్యక్రమంలో, జిఎం సేఫ్టీ రఘు కుమార్, ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రవి, ఏరియా రక్షణ అధికారి రవీందర్, డీజీఎం ఈ&ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఈడి రాజన్న, అటవీ అధికారి రమణారెడ్డి, ఏరియా సర్వే అధికారి బందోపాధ్యాయ, ఎస్ కె గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదిర్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, పర్చేస్ అదికారి బాబు, సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డివై పిఎం ఆసిఫ్, జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల విందు కోసం చోరీ

**- దొంగలిద్దరూ భైంసా మండలం చుచుంద్ వాసులు**

**- చోరీ చేసిన గుడి గంటల స్వాధీనం - విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ జానకీ షర్మిలా**

**నిర్మల్ ప్రతినిధి భైంసా జనవరి 2, సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణ శివారులోని నాగదేవత ఆలయంలో చోరి ఘటన కేసు 48 గంటల వ్యవధిలో పోలీసులు చేధించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, పట్టణ సీఐ గోపినాథ్ లు సంబంధిత చోరి ఘటన చేధించేందుకు గాను ప్రతిష్మాత్మకంగా వ్యవహారించి సత్ఫలితాలు సాధించారు. గురువారం ఉదయం భైంసాలోని ఎస్పీ క్యాంప్ ఆఫీస్ లో జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిలా చోరి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. భైంసా మండలం చుచుంద్ గ్రామానికి చెందిన విశాల్, సంఘ రతన్ అనే ఇద్దరు స్నేహితులు. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాను డబ్బులు లేకపోవడంతో చోరి చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగానే నాగదేవత ఆలయానికి వెళ్లి మందిర తాళం పగులగొట్టి లోనికి వెళ్లి దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీ కానుకలతో పాటు గుడిలోని గంటలను సైతం వీరు చోరి చేశారు. సంబంధిత ఘటనపై కేసు నమోదు చేసిన భైంసా పట్టణ పోలీసులు ప్రతిష్మాత్మకంగా వ్యవహారించి దొంగలను పట్టుకున్నారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో దొంగలిద్దరూ ధరించిన దుస్తులకు ఆలయంలోని పసుపు, కుంకుమ అంటుకుంది. అంతే కాకుండా చోరి జరిగిన సమయంలో ఉదయం 4 గంటల నుండి 6 గంటల సమయంలో పట్టణ ప్రవేశ మార్గంలోని సీసీ







కెమెరాలన్నింటిని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంలో చోరికి పాల్పడ్డిన ఇద్దరిలో ఒకరికి పసుపు, కుంకుమ అంటినట్లుగా గుర్తించి అనుమానితుడి భావించి విచారణ చేపట్టారు. ఆ తర్వాత సంబంధిత వ్యక్తులు ఇద్దరు చోరికి పాల్పడ్డట్లుగా నిర్ధారించి గురువారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. 48 గంటల వ్యవధిలో కేసును చేధించిన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్ తో పాటు పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ జానకీ షర్మిలా అభినందించారు.

---

**జర్నలిస్టు సంక్షేమానికి**

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు**

**కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు**

**ఆసిఫాబాద్ ప్రతినిది 2 జనవరి సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలిసి జర్నలిస్టులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎంతోకాలంగా ప్రెస్ క్లబ్ భవన



నిర్మాణం కోసం జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ హయాంలో భవనం నిర్మాణం చేపడతామని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో చేపట్టే నాలుగు పనుల కోసం రూ. 57 లక్షలను ఎస్డిఎఫ్ నిధుల కింద మంజూరైనట్లు తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలో జర్నలిస్టుల భవన నిర్మాణానికి రూ. 25 లక్షల రూపాయలు, గుండాల గ్రామంలో అభివృద్ధి పనుల కోసం రూ. 8 లక్షలు, రెబ్బెన మండలం గంగపూర్ గ్రామంలో కమ్యూనిటీ షెడ్ల నిర్మాణం కోసం రూ. 10 లక్షలు, ఆలయ ముఖ ద్వారం నిర్మాణం కోసం రూ. 14 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్ ,నాయకులు చరణ్, అబ్దుల్లా, అసద్, విశాల్, సలాం ,జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

---

**మృతుల కుటుంబాలకు**

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**మందమర్రి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఆదేశాల మేరకు ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం మందమర్రి 19వ వార్డు విద్యానగర్ కు చెందిన గోడిసేల రాజం, ఆవునూరి రాయమల్లు లు అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న మందమర్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు విషయాన్ని చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామికి తెలుపగా, వారి కుటుంబాలకు అండగా నిలవాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం గోడిశెల రాజం కుటుంబాన్నీ పరామర్శించి పదివేల రూపాయలు అందజేశారు. అలాగే విద్యానగర్ ఎస్సీ ఎస్టీ కాలనీలో కాలం చేసిన మరో వ్యక్తి ఆవునూరి రాయమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్



గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్, పట్టణ నాయకులు మంకు రమేష్, ఎండి సుకూర్, వేటూరి సత్యనారాయణ, డాక్టర్ లింగన్న,ఛీద్రాల సతీష్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

---

## ఆసుపత్రి వైద్య ఖర్చుల కోసం బాధితుడికి 5వేల ఆర్థిక సహాయం అందజేత

**- మరోసారి మానవత్వం చాటుకున్న రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ**

**- రెహమాన్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేయడమే మా లక్ష్యం - జాటోత్ దవిత్ కుమార్, షేక్ ఖాసిం**

**జైనూర్ జనవరి 2 మేజర్ సూర్య న్యూస్**

లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాన్య నిరుపేద రైతు జాధవ్ రవీందర్ ఫోటో గ్రాఫర్ 40 గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వారిది నిరుపేద కుటుంబం



కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం రెహమాన్ ఫౌండేషన్ ప్రతినిధులు షేక్ ఖాసిం, జాటోత్ దవిత్ కుమార్ లు రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రానికి విచ్చేసిన ఫౌండేషన్ చైర్మన్ స్వయంగా బాధితుడి ఇంటికెళ్ళి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని సామాజిక సేవలో భాగంగా 5వేల రూపాయలు నగదు సహాయాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. తాను, తన కుటుంబం బాగుపడితే చాలు అనుకుంటున్న ఈరోజుల్లో సామాజిక సేవకుల సూచన మేరకు వెంటనే స్పందించి బాధితునికి తక్షణ ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. పేద కుటుంబానికి చెందిన బాధితుడు జాధవ్ రవీందర్ ఫోటో గ్రాఫర్ కు ఆర్థిక సహాయం చేయటానికి దాతలు ముందుకు రావాలని సామాజిక సేవకులు షేక్ ఖాసిం, జాటోత్ దవిత్ కుమార్లు కోరారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలనే మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని అందజేశామని సామాజిక సేవకులు షేక్ ఖాసిం, జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు. తాను కష్టంలో ఉన్నానని గుర్తించి చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన రెహమాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు బాధితుడు జాధవ్ రవీందర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాథోడ్ కిరణ్ నాయక్, జాధవ్ గణపత్ నాయక్, చప్డే మారుతీ, జాధవ్ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

---

## మాజీ ప్రాధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

**- కాకా కుటుంబానికి మన్మోహన్ సింగ్ విడదీయలేని బంధం.**

**- ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.**

**బెల్లంపల్లి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్:**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీ కి,దేశానికి తీరని లోటని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ సంతాప సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్కు మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి కుటుంబానికి విడదీయలేని బంధం ఉంది. జైపూర్ పవర్ ప్రాజెక్టు కు డబ్బులు సాంక్షన్ చేయించిన ఘనత మన్మోహన్ దే అన్నారు. రామగుండం ఎఫ్సీఐ తెచ్చిన ఘనత, న్యూక్లియర్ డీల్ చేసిన ఘనత కూడా ఆయనదేనని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మన్మోహన్ ఆశయాల సాధనకు కృషిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు పూల మలాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మత్తమారి సూరిబాబు,చిలుముల శంకర్,కార్ముూరి రాంచందర్, రమేష్,బండి ప్రభాకర్ యాదవ్,సంగతి సత్యనారాయణ,రత్నం ప్రదీప్, నాతరి స్వామి, గట్టు బాణేష్, రొడ్డ శారద,సూరం రవీందర్ రెడ్డి, గెల్లి జయరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల ధర్నా

- బోధన సిబ్బంది లేరు
- ప్రయోగశాలలు అసలే లేవు
- వసతిగృహం,రవాణా సౌకర్యం లేదు
- ప్రవేశాలు ఎందుకు కల్పించారు..?

**ఆసిఫాబాద్ ప్రతినిది,సూర్య మేజర్ న్యూస్**

దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలలో రెండవది కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాగా, నీతి ఆయోగ్ ఎప్పుడో పేర్కొన్నది. ఈ జిల్లాలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడం పట్ల, సర్వత్ర హర్షం వ్యక్తమైంది. భవనాలు నిర్మించారు కానీ, బోధన సిబ్బంది మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు గురువారం రోజున వైద్య కళాశాల నందు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభమైనప్పటి నుండి ఈ కళాశాలలో వైద్య విద్యను బోధించే ప్రొఫెసర్లు,అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేకపోవడంతో వైద్య విద్య అందడం లేదని విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ వైద్య కళాశాలలో 115 మంది ప్రొఫెసర్లు బోధనా సిబ్బంది ఉండాల్సి ఉండగా, కేవలం ఏడుగురు బోధన సిబ్బందితో కొనసాగుతుండడం గమనార్హం. ఏడుగురు బోధన సిబ్బందితోవైద్య విద్యను ఎలా నేర్చుకోవాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య కళాశాలలో భవనాలు నిర్మించినారు కానీ అందులో పాఠాలు బోధించాల్సిన అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులకు వైద్య విద్య అందడం లేదు. బోధన సిబ్బంది బోధ నేతరా సిబ్బంది నియమించకుండా ఈ వైద్య కళాశాలను ఎలా ప్రారంభించారని, తాము కళాశాలలో ప్రవేశాలు పొంది తీవ్రంగా నష్టపోతున్నామని విద్యార్థులు వాపోయారు. ఈ వైద్య కళాశాలను 2023 విద్యా సంవత్సరంలో ప్రారంభించి, 100 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. ఈ సంవత్సరం మరో వంద మంది విద్యార్థులు కళాశాలలో ప్రవేశం పొందారు. బోధన సిబ్బంది లేకపోవడం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకువచ్చి, ఆ ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసిన,అందులో వైద్యులు వైద్య పరికరాలు లేకపోవడంతో, అటు రోగులు ఇటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.




వైద్య విద్యార్థులు నేర్చుకోవడానికి ఎటువంటి సౌకర్యాలు లేవు అయినప్పటికిని ఈ వైద్యకళాశాలకు ఏ విధంగా అనుమతులు మంజూరు చేశారో అర్థం కావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. అంతేకాకుండా విద్యార్థుల కోసం పాత కలెక్టరేట్ భవనాన్ని వసతి గృహంగా తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఈ భవనంలో విద్యార్థులకు కనీసం మౌలిక సౌకర్యాలు లేవని విద్యార్థులు తెలిపారు. కేవలం ప్రిన్సిపాల్ ఉన్నప్పుడే విద్యార్థులకు సరైన మెనూ ప్రకారం భోజనం అందుతుందని, ప్రిన్సిపల్ లేనప్పుడు నాసిరకం భోజనం అందిస్తున్నారని వారు తెలిపారు. ఈ వైద్య కళాశాలలో ప్రొఫెసర్లు,బోధన సిబ్బంది, ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వసతి గృహం నుండి వైద్య కళాశాల వరకు గతంలో ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారని, ప్రస్తుతం అది కూడా లేకపోవడంతో వైద్య విద్యార్థులు వసతి గృహం నుండి వైద్య కళాశాల వరకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. వెంటనే రవాణా సౌకర్యం, వైద్య కళాశాలలో బోధనా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, వినతి పత్రం అందజేశారు. కనీస సౌకర్యాలు లేనటువంటి ఈ వైద్య కళాశాలకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి వైద్య కళాశాలలో ఏ విధంగా వైద్య విద్యను అభ్యసించాలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే బోధన సిబ్బందిని వసతి గృహాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరారు.

### మాదిగ హక్కుల దండోరాలో

## చేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**బెల్లంపల్లి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మాదిగ హక్కుల దండోరా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ కుమార్ మాదిగ అధ్యక్షతన మాదిగ హక్కుల దండోరా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోనీ వివిధ మండలాలలోని ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ హక్కుల దండోరాలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చిలుక




రాజనర్సు, ఆర్కిల్ల దుర్గయ్య, కంపెల్లి రాజం, కోళ్ల రమేష్, కుష్ణపెల్లి రాజలింగు, గోగర్ల శేఖర్, ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు అయిల్లా శంకర్, వేముర్ల మోహన్ సాయి, ఇప్ప సాయి మిత్ర,అయిల్లా దూరగప్రసాద్, అరెపల్లి భానేశ్ మాదిగ హక్కుల దండోరాలో చేరారు.వారిని రాష్ట్ర నాయకులు మాదిగ హక్కుల దండోరా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చిలుక రాజనర్సు మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా జాతి పట్ల జాతి ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఎమ్మార్పీఎస్ నుండి మాదిగ హక్కుల దండోరాలో చేరిన నాయకుల అనుభావాన్ని వారి ఆలోచనలను ఉద్యమ బలోపేతానికి వినియోగించి మా జాతి ఐక్యత కోసం, హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆకునూరి రాజ కుమార్ మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా ఏ ఇతర సంఘాలకు వ్యతిరేకం కాదు, మన మాదిగ జాతి హక్కుల కోసం మనకు రవాలిసిన హక్కుల గురించి మన ఆత్మగౌరవం కోసం పోరాడే సంఘము మాత్రమే అని చెప్పడం జరిగింది. బెల్లంపల్లి మండలం బుద ఖుర్ద్ గ్రామ వాస్తవ్యుడు అయిల్ల శంకర్‌ను మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల అధ్యక్షుడిగా నియమించడం జరిగింది.

## డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ...ఎం వి ఐ తిరుపతి, శంకర్

**వాంకిడి జనవరి 2,సూర్య మేజర్ న్యూస్**


వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రత నిమాలను తప్పనిసరిగా పాటించాలని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తిరుపతి, శంకర్లు సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఆర్టిఏ చెక్పోస్ట్ వద్ద వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధలనలలో భాగంగా సీట్ బెల్టు, హెల్మెట్, తప్పనిసరిగా ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమవుతుందని, అలాగే ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ సిబ్బంది పాల్గొన్నారు.




### బెల్లంపల్లి శాంతిఖని గని కార్మికులకు ప్రమోషన్ పత్రాలు అందజేత

**బెల్లంపల్లి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గుగనిలో పనిచేస్తున్న 36మంది కార్మికులకు ప్రమోషన్ పత్రాలను శాంతిఖని గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా అందజేశారు. గురువారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడారు. గనిలో పని చేస్తున్న 36 మంది కార్మికులకు సీనియార్టీ ప్రాతిపదికన కార్మికులకు సర్వీస్ లింక్డ్




ప్రమోషన్( ఎస్ఎల్పీ) ప్రమోషన్లు యాజమాన్యం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు వినియోగించుకోవాలని మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, సింగరేణి అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ డి నాగవర్ధన్, గని సీనియర్ పిఓపి ఈ రవికుమార్,గని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తిర్యాణి మండల ప్రజా ప్రతినిధులు

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మికి గురువారం తిర్యాని మండలం ప్రజాప్రతినిధులు ఆసిఫాబాద్‌లోని ఆమె స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలియజేసి. మండలంలోని ఇద్దరికీ సుమారు 50, 000 విలువ చేస్తే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చుంచు మాజీ జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గాయంగి మల్లేష్, బ్రహ్మం, బుర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్ -11ను విజయవంతం చేద్దాం

- బాల కార్మిక వ్యవస్థను రూపు మాపుదాం - కమీషనరేట్ పరిధి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీ సమీక్షా సమావేశం
- ప్రతి ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలి

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ జనవరి ఒకటో తారీకు నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్-11ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ వివిధ డిపార్ట్మెంట్‌లకు చెందిన అధికారులను కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమీషనర్ అధ్యక్షత గురువారం వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశం




నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ -11లో పాలుపంచుకొంటున్న ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలనీ కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని అన్నారు. కానీ క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి ,తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలని అన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్‌కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు.ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్‌తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి,నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టి లు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్‌కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఎ.సి.పి. మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్- రమేష్ బాబు, ఎస్.ఐ- రాజేష్, శైలజ,లచ్చన్న, శరణ్య,సి.డబ్లు.సి ఛైర్మెన్-శ్రీధర్, డీ.ఏం&హెచ్.ఓ- అన్నప్రసన్న కుమారి, లేబర్ ఆఫీసర్- హేమలత ,సత్యనారాయణ, డి.సి.పి.ఓ- కమలాకర్ & ఆనంద్, పి.ఓ- జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ - సత్యనారాయణమూర్తి & అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్- రజీత, చైల్డ్ లైన్- ఉమాదేవి, రమాదేవి & ప్రవీణ్ కుమార్, సి.డబ్లు.సి మెంబర్-శ్యామ్ సుందర్, సుమలత ,సబ్ డివిజనల్ ఇన్చార్జి , టీం సభ్యులు పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితా ప్రచురణకు సిద్ధం

## ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2025లో భాగంగా చేపట్టిన ప్రక్రియ పూర్తి చేసుకొని తుది ఓటరు జాబితా ప్రచురణకు సిద్ధం చేయడం జరిగిందని ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల



సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, భైంసా రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ,లోకేశ్వర్రావు, కోమల్రెడ్డి, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళలతో కలిసి ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో తుది ఓటరు జాబితా ప్రచురణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ 01-01-2025 నాటికి 18 సం.ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు జాబితాలో రెండు/ మూడు ఎపిక్ కార్డులు కలిగిన,చిరునామా మారిన,మరణించిన వారి వివరాలు మార్పులు,సవరణలు,తొలగింపులపై భారత ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా బూత్ స్థాయి అధికారులు,రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ ఏజెంట్ల సమన్వయంతో తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ,పరిశీలన, ముసాయిదా జాబితా ప్రచురణ, ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం దశలు పూర్తి చేసుకొని తుది జాబితా ప్రచురణకై అనుమతి కొరకు ఎన్నికల సంఘంకు పంపించడం జరిగిందని, అనుమతి పొందిన అనంతరం ఈ నెల 6వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ముసాయిదా జాబితాపై వచ్చిన 434 ఫిర్యాదులు / అభ్యంతరాలను స్వీకరించి 427 పరిష్కరించడం జరిగిందని, 7 పున:పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1000 మంది పురుషులకు గాను 1 వేయి 23 మహిళలు ఉన్నారని, 683 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 23 వేల 967 ఎపిక్ కార్డులకు గాను 8 వేల 74 కార్డులు తయారై పంపిణీ చేయడం జరిగిందని, మిగతా త్వరలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 6వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తుది ఓటరు జాబితా అందించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలు, తహశిల్దార్, రాజస్వ మండల అధికారి, ఇతర సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల , సూర్య మేజర్ న్యూస్**

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్ తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా రవాణా శాఖ నుండి సేవలను మరింత వేగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా లైఫ్ లో నేనే హీరో...

**తలమడుగు,సూర్య మేజర్ న్యూస్**





నువ్వున్న లేకున్నా ఈ సమాజంలో రోజులు గడుస్తూనే ఉంటాయి. సంవత్సరాలు మన నుండి దూరం అవుతూనే ఉంటాయి. గతేడాదిలో చేసిన తప్పులను ఒప్పులను పక్కనపెట్టి కొత్త సంవత్సరంలో అడుగుపెట్టిన నువ్వు గతం గురించి వదిలేసి భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రతి రోజు శ్రమిస్తూ నీలో ఉన్న బలహీనతనే బలంగా చేసుకొని ఎక్కడైతే ఓడవో, ఎక్కడైతే నీ పరువు పోయిందని బాధపడుతున్నావో అక్కడే గెలుపును, పరుగును నిఅవుతూనేకుని నిన్ను చూసి నవ్విన జనాలతోనే సెల్యూట్ కొట్టుకునే రెంజ్ కి ఎదగాలంటే నీలో ఓపిక,సహనం,ఆత్మవిశ్వాసం చాలా అవసరం నేడు నువ్వు నేను ఆలోచించే విధానమే సరిగ్గా ఉండదు ఎప్పుడు కూడా ఎదుటోళ్లపై ఆధారపడి వాళ్ళు ఇది సాధించారు వీళ్లు గొప్ప స్థాయిలో ఉన్నారు నా వయసు వాళ్ళు స్థిరపడ్డారు. నేను ఇంకా ఏదో ఒకటి సాధించడంలోని నా సమయం అంతా వృధా అవుతుంది. ఇంకెప్పుడూ నేను స్థిరపడతానో అనే భయాన్ని నీ మనసులో నుంచి బయటపడేసి ఈ ఏడాది నుంచి ఇతరులపై ఆధారపడకుండా ఆత్మవిశ్వాసంతో నిన్ను నువ్వు హీరోగా ఎప్పుడైతే ఊహిస్తావో ఆ రోజు నుంచి నువ్వు ఏది చేసినా నిన్ను విశ్వసించే వాళ్లు పడుతూ ఉంటారు అలా జరగాలంటే నీ సంకల్పాన్ని నమ్మి దానికోసం ఎక్కడి దాకైనా ఎంతకాలమైనా నీకు వస్తున్న సమస్యలపై నీ దగ్గర ఉన్న జ్ఞానంతో యుద్ధం చేస్తూనే ఉండు నీ కష్టాన్ని నమ్మి ప్రతిరోజు శ్రమిస్తూ కష్టపడుతూ నీ గమ్యాన్ని చేరుకున్న రోజు నువ్వు ఇప్పుడు చూసి ఎవరినైతే వాళ్లు ఎదిగారు నేను ఇంకా ఇక్కడే ఉండిపోయానని బాధపడుతున్నావో వాళ్లకంటే గొప్పగా నువ్వు ఎంచుకున్న రంగంలో ఉద్యోగంలో వ్యాపారంలో అభివృద్ధి చెందుతావు అప్పుడు నిన్ను చూసి నవ్విన సెటైర్లు వేసిన వాళ్లను సైతం నీ దగ్గర పనిచేసేలా నిన్ను నమ్ముకుని రోజు కూడా వస్తుంది. కాబట్టి గడిచిన కాలం గురించి వదిలేసి రాబోయే భవిష్యత్తు కోసం ఇప్పుడున్న వర్తమానంలో కార్యాచరణ చేస్తూ నీ కోరికలను ఒక్కొక్క మెట్టుగా కట్టుకొని మెల్లిమెల్లిగా ఆ మెట్టును ఎక్కుతూ ఉన్నత స్థాయికి ఎదిగి నిన్ను చూసి నవ్విన జనాలతోనే మావాడు ఈ స్థాయికి ఎదిగాడు అని వాళ్ళ నోటి వెంట గొప్పగా నీ పేరును జపించేలా చేసే సత్తా నీలో ఉంది. నీవల్ల ఏదీ సాధ్యం కాదని ఎవరో అన్నారని నిన్ను నువ్వు తక్కువ చేసుకొని అక్కడే నీ మనసు నీ మెదడు పెట్టేస్తే నువ్వు ఇంకా కష్టపడలేవు భవిష్యత్తు కూడా నిన్ను హేళన చేస్తూనే ఉంటుంది అలా హేళన చేయకుండా నిన్ను నువ్వు తక్కువ చేయకుండా ప్రస్తుతం ఉన్న కాలంలో గతాన్ని వదిలేసి వీడితో ఏది సాధ్యం కాదు అనే ముద్ర వేసిన వాళ్లను ఏమి అనాల్సిన అవసరం మనకు అసలే లేదు మనం విజయంతోనే వాళ్లకు సమాధానం ఇస్తుంటే ఆ నవ్విన వాళ్లు ఆ సెటైర్లు వేసిన నువ్వు ఏది సాధించలేవని హేళన చేసిన వాళ్ల ముందర సొంత కాళ్లపై నిలబడి నీ విజయం సాధించి తలెత్తుకొని నిన్నన్న వాళ్ళ ముందర నుంచి నిశ్శబ్దంగా వెళుతున్న నిన్ను చూసి నిన్ను హేళన చేసిన వాళ్ల కాళు గజగజ వానికి పోతాయి ఉన్నత స్థానానికి ఎదిగితే అలాంటి వాళ్ళు నీ దగ్గరకు వచ్చి నిన్నే సహాయము అడిగే రోజులు కూడా వస్తాయి. ఎవరేమన్నా ఎవరేమనుకున్నా నిన్ను నువ్వు తక్కువ చేసుకోకు గత సంవత్సరంలో చేసిన తప్పులను వదిలేసి ఈ సంవత్సరంలో అలాంటి తప్పులకు తావు లేకుండా నీ డ్రీమ్స్ ను సాధించుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తావని నా ఓ చిన్న తాపత్రయం. మిత్రమా నువ్వు సంతోషంగా ఉండకుండా పర్లేదు కానీ మరొకరిపై ఏడవకుండా నీ జీవితాన్ని గడిపేస్తూ ఉండు నీ ఏడుపు వాళ్ళ ఎదుగుదల అవుతుంది వాళ్ల ఎదుగుదల నీ ఏడుపుగా మారుతుంది. గుర్తుంచుకో మిత్రమా నువ్వు బాధ్యతగా జీవిస్తూ ఇతరులపై గౌరవాన్ని ఇస్తూ ముందుకు సాగు నీకు విజయం తథ్యం.

ఎల్పుల శివకృష్ణ జర్నలిస్ట్
7661008812

# దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి సిఐటియు వినతి





### - యూనియన్‌లతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తాం - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**మందమర్రి,జనవరి2,సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం, అలవెన్సులపై ఐటి మాఫీ, మారు పేర్లు, సంస్థకు రావలసిన 33 వేల కోట్ల బకాయిల చెల్లింపు వంటి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని బ్రాంచీల అధ్యక్ష కార్యదర్శులు కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రి వినతి పత్రం అందజేశారు. కార్మిక సమస్యల దీర్ఘకాలిక పెండింగ్ అంశాల పరిష్కారానికై సిఐటియు ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేస్తు, పరిష్కార ఆందోళన కార్యక్రమాలలో భాగంగా సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో, సీఐటీయూ కోల్ బెల్ట్ ప్రాంత బ్రాంచీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని గురువారం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి వినతి పత్రం అందజేశారు. సొంతింటి పథకం అమలు వల్ల అటు యాజమాన్యానికి ఇటు ప్రభుత్వానికి ఎలాంటి భారం పడకుండా అమలవుతుందనే విషయాన్ని యూనియన్ సలహాదారు భూపాల్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు లు సవివరంగా వివరించారు. ఈ మేరకు సానుకూలత వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని, అందుకు అతి త్వరలో ఈ విషయంపై అన్ని సింగరేణి కార్మిక యూనియన్ లతో మరొక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ అందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్, ఆర్జి-1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మేందే శ్రీనివాస్, మెదరి సారయ్య, ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, ఈద వెంకటేశ్వర్లు, ఆర్జి-2 అధ్యక్ష కార్యదర్శులు రాంప్రసాద్, కుంట ప్రవీణ్, కుమార్ ఆర్జి-3 నుండి రవికుమార్, శ్రీనివాస్, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచి ఆర్థికంగా పరిపుష్టం కావాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచి ఆర్థికంగా పరిపుష్టం కావాలని, రైతులకు విశిష్టమైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘాల పునర్విభజన అంశంపై జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు శంకర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఎ.జి.ఎం. రామకృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి సహకార సంఘాల ప్రతినిధులు, మండల వ్యవసాయ



అధికారులు,బ్యాంక్ మేనేజర్లు,సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు సమర్పించే సమయంలో సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టిత, వ్యాపార లావాదేవీలు, సంఘ సిబ్బంది వివరాలు, భౌగోళిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఉపయోగపడే విధంగా పునర్విభజన జరగాలని తెలిపారు. గ్రామీణ రైతుల అవసరాల ప్రాతిపదికన నూతనంగా ఏర్పాడిన రెవెన్యూ మండలాల ప్రాతిపదికన రైతు సహకార సంఘాల పునర్విభజన చేయాలని తెలిపారు. సహకార సంఘాల పునర్విభజన రైతులకు ప్రయోజనకరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ జనవరి 2, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈనెల 5, 6, 7 తేదీలలో నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. స్టేజి, స్టాల్స్, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. స్టాళ్లు, స్టేజి ఏర్పాటు చేయబోయే ప్రదేశాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఆర్డీఓ విజయలక్ష్మి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసిల్దార్ రాజు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## విజయ గణపతి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్.**

విజయ గణపతి దేవాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జనవరి ఒకటో తేదీన



గురుస్వామి గాదె కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల పూజ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఉదయం ఐదు గంటలకి అభిషేకం 11 గంటలకి లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు అయ్యప్ప మండల పూజ అత్యంత వైభవవేతంగా నిర్వహించారు.మండల పూజ కి ముందు నిర్వహించిన సాంస్కృతిక భజన కార్యక్రమాలు భక్తులను చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఉప్పలయ్య, రాజు సదానందం, స్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఆది జాంబవ సంఘం పట్టణ అధ్యక్షుడి ఎన్నిక

**మందమర్రి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్.**

ఆది జాంబవ సంఘం నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కంబాల రాజనర్సు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో పట్టణ నూతన అధ్యక్షుడిని సభ్యులు ఏకగ్రీవంగా కంబాల రాజనర్సు ను ఎన్నుకున్నారు. గతంలో అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించిన వాసాల శంకర్ రాజీనామా చేయడంతో సంఘం అత్యవసర సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజనర్సు ను మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అభినందించి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీడునూరి శంకర్, దాసరి రాజనర్సు, తుంగపిండి శ్రీనివాస్, విరుగురాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 77 వేల 507 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 26 వేల 111 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని,



సంబంధిత 8 వేల 169 మంది రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 26 రైస్ మిల్లులకు సి. ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 168 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

## నూతన సంవత్సరంలో జిల్లాను ముందంజలో నిలుపుదాం..జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జనవరి 2, సూర్య మేజర్ న్యూస్**

నూతన సంవత్సరంలో నిర్మల్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అధికారులు, పలు కార్యాలయాల సిబ్బంది కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, కార్యాలయాల సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లాలని తెలిపారు. అధికారులు, సిబ్బందికి కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరి సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కలెక్టర్‌ను కలిసేందుకు వచ్చిన వారందరు నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ అదనపు ఎస్పీ రాజేష్ మీనా

**నిర్మల్ జనవరి 2, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ కు నూతనంగా సబ్ డివిజన్ అదనపు ఎస్పీగా నియమితులైన రాజేష్ మీనా జిల్లా కాలెక్టర్ అభిలాష అభినవ్ ను గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు. జిల్లాకు బదిలీపై వచ్చిన సబ్ డివిజన్ అదనపు ఎస్పీకి కలెక్టర్



శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి.-కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**వాంకిడి జనవరి 2,సూర్య మేజర్ న్యూస్**

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం వాంకిడి మండలంలోని బంబార ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. వంట గది, పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి కల్పిస్తున్న సౌకార్యాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారమే భోజనాలు అందించాలని, హాస్టల్ పరిసరాలని నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వార్షిక పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణ సాధించేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఆనంతరం మండల కేంద్రంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇల్ల సర్వేను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా చేయడంతో పాటు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రియాజ్ ఆలి, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీగా
## ఏర్పాట్లు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,జనవరి 2,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ తో కలిసి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 5,6,7 వ తేదీలలో మూడు రోజులపాటు జరగబోవు నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాలను జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులంతా శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఎక్కువ సంఖ్యలో స్టాళ్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా చరిత్రను తెలియజేసే విధంగా ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా హోర్డింగులు ఏర్పాటు చేసి, కరపత్రాలను పంపిణీ చేయాలన్నారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సందర్శకులకు త్రాగునీరు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలనీ, పోలీసు శాఖ వారి సహకారంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్మల్ ఉత్సవాలను నిర్వహించాలన్నారు. సందర్శకులకు అన్ని వివరాలు తెలిసే విధంగా సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని, కార్యక్రమాన్ని సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచాలన్నారు. సాంస్కృతిక




కార్యక్రమాలు నిర్వహించినప్పుడు విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలన్నారు. అనంతరం ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### రేంజ్ ఆఫీసర్లను
## అభినందించిన డిఎఫ్ఓ

**జన్నారం,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల్ జిల్లా అటవీ అధికారి శివ్ ఆసిస్ సింగ్ జన్నారం అడవి డివిజన్ రేంజ్ ఆఫీసర్లను అభినందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు



చెప్పడానికి మంచిర్యాల్ జిల్లా అటవీ అధికారి కార్యాలయానికి వెళ్లిన జన్నారం, ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, కారం శ్రీనివాసులు డిఎఫ్ఓ శివ సింగ్ కు గురువారం న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ శివ్ ఆసీస్ సింగ్ మాట్లాడుతూ కలప స్మగ్లింగ్ జరగకుండా చూడాలని రాత్రి, పగలు అనే తేడా లేకుండా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. స్మగ్లర్ల కదలికలపై దృష్టి సారించాలన్నారు.

## కామన్ పల్లి మహేంద్ర సంఘం కమిటీ ఎన్నిక

**జన్నారం, జనవరి 02, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కామన్ పల్లి, దేవుని గూడా గ్రామాల మహేంద్ర సంఘం కార్యవర్గాన్ని గురువారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఓడిపెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా నీల నర్సింగం, కోశాధికారిగా కోడి జుట్టు రాజన్న, ప్రచార కార్యదర్శిగా ఒడిపల్లి వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాతో సన్మానించారు.

### జిఎంను కలిసిన
## ఐఎన్టియూసి నాయకులు

**కాసిపేట,జనవరి 2, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి డివిజన్ కాసిపేట-2వ గని ఐఎన్టియూసి నాయకులు గురువారం మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ రెడ్డిని కలిసి జిఎం కు



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, ఫిట్ సెక్రటరీ కారుకూరి తిరుపతి,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చింతం రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన
## మండల నాయకులు

**కాసిపేట, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ ఉండనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని అరుణాచల ఈశ్వరున్ని మొక్కినట్లు తెలిపారు. స్వామివారి లడ్డూ ఎమ్మెల్యేకు అందించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

